



# కరపత్రం

SINCE 2014

గురువారం మే 28, 2026 | సంపుటి : 2 | సంచిక : 226 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4


## పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ



- అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశం
- ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలన్న రేవంత్

హైదరాబాద్,మే27 :
వాతావరణ శాఖ పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో భారీ వర్షాలు, బలమైన ఈదురుగాలులపై అలర్ట్‌గా ఉండాలని దిశానిర్దేశం చేశారు. ప్రత్యేకంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అదనపు ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేసి రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా చూడాలని అధికారులకు మార్గనిర్దేశం చేశారు. కల్లాల్లో నిల్వ ఉంచిన ధాన్యం వర్షానికి తడవకుండా అవసరమైన టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని సీఎం సూచించారు. ఇప్పటికే కొనుగోళ్లు పూర్తయిన కేంద్రాల నుంచి టార్పాలిన్లను ఇతర అవసరమైన ప్రాంతాలకు తరలించాలని పేర్కొన్నారు. రైతుల ధాన్యం భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు స్పష్టం చేశారు. అలాగే వాతావరణ కేంద్రం బలమైన ఈదురుగాలుల హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో అధికారులు వెంటనే స్పందించేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు అవసరం లేకుండా బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

### అకాల వర్షంతో చల్లబడ్డ వాతావరణం

## కల్లాల్లో తడిసిన ధాన్యంతో రైతుల ఆందోళన




- పలు జిల్లాల్లో ఉరుములు, ఈదురుగాలుల వర్షం
- తక్షణమే ధాన్యం కొనుగోళ్లు చేయాలని డిమాండ్

హైదరాబాద్,మే27 :
భానుడి భగభగలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న రాష్ట్ర ప్రజలకు భారీ వర్షంఎండల నుంచి ఉపశమనం కలిగించినా, అన్నదాతలక మాత్రం కన్నీరు మిగిల్చింది. మంగళవారం అర్ధరాత్రి నుంచి తెలంగాణలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. అకాల వర్షాలకు పలు కొనుగోలు కేంద్లా ధాన్యం తడిసిపోయింది. పలుచోట్ల చెట్లు విరిగిపోయాయి రవాణాకు అంతరాయం ఏర్పడింది. సంగారెడ్డిలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో స్థానికులు ఇబ్బంది పడ్డారు. కామారెడ్డి జిల్లాలో వర్షాలకు కల్లాల్లోని ధాన్యం కొట్టుకుపోయింది. సిద్దిపేట జిల్లా ముత్యాలో అత్యధికంగా 12.3 సెం.మీ. వర్షపాతం నమోదయింది. మహబూబానగర్ జిల్లా భూత్పూర్ మండలంలో 11 సెం.మీ., నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజీపేటలో 8.4 సెం.మీ., నల్లగొండ జిల్లా గుండ్లపల్లిలో 6.2 సెం.మీ. వర్షం కురిసింది. సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. పిడుగులు పడే అవకాశం ఉండటంతో వాతావరణ శాఖ ప్రజలను అప్రమత్తం చేసింది. ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే ధాన్యం తడిసిపోయి నష్టపోతున్నామని రైతులు ఆరోపించారు. డిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్‌కు రేవంత్ లేఖ



హైదరాబాద్:
తుమ్మిడిహెట్టి బ్యారేజ్‌పై మహారాష్ట్ర సీఎంకు రేవంత్ రెడ్డి లేఖ రాశారు. బ్యారేజీ ఎత్తు, నిర్మాణంపై చర్చించేందుకు సమయం ఇవ్వాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. సమావేశానికి అనుకూలమైన తేదీని త్వరగా ఖరారు చేయాలని ఫడ్నవీస్‌కు విజ్ఞప్తి చేశారు. ప్రాణహిత--చేవెళ్ల ప్రాజెక్టును పూర్తి చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం ముందడుగు వేసింది." అని రేవంత్ లేఖలో పేర్కొన్నారు."మొదటి ప్రతిపాదనలో 152 మీటర్ల ఎత్తున తుమ్మిడిహెట్టి బ్యారేజ్ నిర్మాణం. 2016లో 148 మీటర్ల ఎత్తుకు మహారాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది. 148 మీటర్ల ఎత్తు ఉత్తర తెలంగాణ నీటి అవసరాలకు సరిపోదని నిపుణులు తెలిపారు. ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ జిల్లాల సాగు, తాగునీటి కోసమే ఈ నిర్ణయం తీసుకున్నాం. బ్యారేజీ ఎఫ్‌ఆర్‌ఎల్ (ఖీ=ా) పెంచినా మహారాష్ట్రలో ముంపు ప్రభావం చాలా తక్కువ. ఎత్తు పెంచితే గ్రావిటీ ద్వారా తెలంగాణకు నీటిని తెచ్చుకునే వీలుంది" అని లేఖలో సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## త్వరలో ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమం




- ఇప్పటికే సుమారు లక్ష ఇళ్ల నిర్మాణం పూర్తి
- జీహెచ్‌ఎంసీ పరిధిలో 18వేల ఇళ్లు మంజూరు
- కెటిఆర్ సవాల్‌పైనా మరోమారు ఘాటు విమర్శలు
- మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి

హైదరాబాద్,మే27 :
రాష్ట్రవ్యాప్తంగా త్వరలో ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమం చేపడతామని తెలంగాణ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇప్పటికే సుమారు లక్ష ఇళ్ల నిర్మాణం పూర్తయిందని చెప్పారు. జూన్ చివరి నాటికి మరో లక్ష పూర్తవుతాయన్నారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో 18వేల ఇళ్లు మంజూరు చేశామని మంత్రి వివరించారు. సచివాలయంలో సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, అజహరుద్దీన్‌తో కలిసి పొంగులేటి మీడియా సమావేశం నిర్వహించారు. తొలిదశలో హైదరాబాద్‌లో లక్ష ఇళ్లు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.



## రైతుల ఆగ్రహంలో కాంగ్రెస్ కొట్టుకుపోతుంది

- ధాన్యం సేకరణలో ఎప్పుడూ లేనంత నిర్లక్ష్యం
- మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శలు

వనపర్తి,మే27
రైతులకు దుర్భర పరిస్థితులు కల్పించిన కాంగ్రెస్ ప్రభుత్వం మట్టికొట్టుకుపోవడం ఖాయమని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు.


2 లో




## డిజిటల్ చెల్లింపుల్లో జాగ్రత్త

ప్రజలను హెచ్చరించిన సిపి సజ్జన్నార్

హైదరాబాద్,మే27 :
బక్రీద్ పండుగ నేపథ్యంలో.. డిజిటల్ చెల్లింపుల విషయంలో వ్యాపారులు జాగ్రత్తగా ఉండాలని హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ హెచ్చరించారు.

## ప్రధాని మోడీతో తమిళనాడు సిఎం విజయ్ భేటీ

- రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి ప్రధానికి సిఎం వినతి
- పలు అంశాలపై ప్రకటనవిడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం




న్యూఢిల్లీ,మే27 :
తమిళనాడు ముఖ్యమంత్రి సి.జోసెఫ్ విజయ్ ఢిల్లీలో తొలిసారి జరుపుతున్న అధికారిక పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీని సేవతీర్థ్‌లో బుధవారంనాడు కలుసు కున్నారు.




## సింగరేణిలో 40 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు మాయం

- హరీష్ రావు ఆరోపణల నుంచి దృష్టి మరల్చే యత్నం
- తనపై నిందలు మోపి మళ్లీ జైలుకు పంపే కుట్రలు
- మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆరోపణ

హైదరాబాద్,మే27 :
సింగరేణిలో 40 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు మాయం పై హరీష్ రావు సంచలన ఆరోపణల నుంచి దృష్టిని మరల్చడానికే మంత్రులు తనపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తెలిపారు. తెలంగాణ భవన్‌లో బుధవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.




## దర్యాప్తు సంస్థలను కేంద్రం దుర్వినియోగం చేస్తోంది: సీపీఎం

హైదరాబాద్:
దర్యాప్తు సంస్థలను కేంద్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందని సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యులు విజయ రాఘవన్, బీవీ రాఘవులు విమర్శించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. ఈడీని అడ్డుపెట్టుకుని కేరళ మాజీ సీఎం పినరయి విజయన్‌పై కేంద్రం వేధింపులకు పాల్పడుతోందని ఆరోపించారు.
"కేంద్ర ప్రభుత్వం సీబీఐ, ఈడీలను దుర్వినియోగం చేస్తోంది. సీపీఎం సీనియర్ నేతలపై అవినీతి కేసులు లేనప్పటికీ దాడులు చేస్తోంది. పినరయి విజయన్ నివాసంలో ఈడీ సోదాలు.. రాజకీయ దాడే. ప్రశ్నించే వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని దర్యాప్తు సంస్థలను కేంద్రం ప్రయోగిస్తోంది. ఈ కుట్రలకు వ్యతిరేకంగా రాజకీయంగా, న్యాయపరంగా ప్రజలను సమీకరించి పోరాటం చేస్తాం. వాయిదాల పద్ధతిలో పెట్రోల్, డీజిల్ ధరలను పెంచుతూ సామాన్యులపై తీవ్ర భారాన్ని మోపుతున్నారు.

## కల్లాల వద్ద దైన్యంగా రైతులు

- పంటల కొనుగోలు లేక దీనావస్థ
- వారిని వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలి
- బిఆర్ఎస్ శ్రేణులు రైతులకు అండగా నిలవాలి
- పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ పిలుపు




హైదరాబాద్,మే27 :
రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న అకాల వర్షాలు, ఈదురు గాలుల కారణంగా అనేక వ్యవసాయ మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన వరి, మొక్కజొన్న తదితర పంటలు తీవ్రంగా దెబ్బతినడం అత్యంత బాధాకరమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, రైతాంగానికి అండగా ఉండాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ ఆపత్కాలంలో రైతన్నలకు భరోసా ఇవ్వాలని పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. కరీంనగర్, మహబూబ్‌నగర్, నల్లగొండ జిల్లాలతో సహా రాష్ట్ర వ్యాప్తంగా రెండు రోజులుగా కురిసిన అకాల వర్షాలకు పలు మార్కెట్ యార్డుల్లో వడ్లు వర్షానికి కొట్టుకుపోతుంటే రైతన్నలు కన్నీరుమున్నీరు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

### తెలంగాణలో ఈడీ అధికారుల దాడులు..

## ఏకకాలంలో 8 చోట్ల..



# అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో ఘనంగా మజ్జిగ పంపిణీ

## -- సేవా కార్యక్రమంలో పాల్గొన్న అయ్యప్ప , భక్తులు

**కరపత్రం ప్రతినిధి హుజురాబాద్ మే 27**
వేసవి కాలంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో ప్రజలకు ఉపశమనం కల్పించాలనే ఉద్దేశంతో హుజురాబాద్ పట్టణంలో అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఎండల తీవ్రతతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితిలో దాహార్తిని తీర్చేందుకు, చల్లదనాన్ని అందించేందుకు ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు.

ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ అయ్యప్ప స్వాములు కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమాలకే పరిమితం కాకుండా సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా చురుకైన పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు. మానవ సేవే మాధవ సేవ అనే సూత్రాన్ని ఆచరణలో పెట్టుతూ ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలవడం అయ్యప్ప సేవలో ముఖ్యమైన భాగమని వివరించారు.

ప్రస్తుత పరిస్థితుల్లో అధిక ఉష్ణోగ్రతల కారణంగా ప్రజలు అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని, అలాంటి సమయంలో ప్రజలకు



చల్లని మజ్జిగ పంపిణీ చేయడం ద్వారా కొంత ఉపశమనం కల్పించవచ్చని భావించి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమాజంలో సేవా భావాన్ని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని చెప్పారు.

ఈ సేవా కార్యక్రమంలో జమ్మికుంట అయ్యప్ప దేవాలయ చైర్మన్ సిరిమల్లె జయేందర్ గురుస్వామి ముఖ్యంగా పాల్గొని కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. అలాగే సామల ప్రతాప్ రెడ్డి గురుస్వామి, దొరైరాజు గురుస్వామి, బుర్ర నటరాజు గురుస్వామి, రవీందర్ రెడ్డి గురుస్వామి, నందకిషోర్ గురుస్వామి, వివేకానంద చారి స్వామి, వినోద్ కుమార్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి కరీంనగర్ జిల్లా ప్రచార కార్యదర్శి అనిల్ గౌడ్ పచ్చిమట్లతో పాటు పలువురు అయ్యప్ప భక్తులు, స్వాములు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమంలో భాగంగా ప్రజలకు మజ్జిగ పంపిణీ చేయడంతో పాటు వారితో మమేకమై వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు.

మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి స్థానిక ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఎండల తీవ్రతలో ఇటువంటి సేవా కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని స్థానికులు అభిప్రాయపడ్డారు. నిర్వాహకులు చేపట్టిన ఈ సేవా కార్యక్రమాన్ని ప్రజలు అభినందిస్తూ భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని కోరారు.

సామాజిక బాధ్యతతో పాటు సేవా దృక్పథంతో నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రజల్లో మంచి స్పందనను పొందింది. అయ్యప్ప భక్తుల సేవా తపనకు ఇది నిదర్శనంగా నిలిచిందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# వర్షాకాల ముప్పు నివారణకు ప్రత్యేక చర్యలు -- 6వ వార్డు హౌసింగ్ బోర్డ్ కాలనీని సందర్శించిన మున్సిపల్ చైర్మన్, కమిషనర్

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట మే 27**
జమ్మికుంట పట్టణ పరిధిలోని 6వ వార్డు హౌసింగ్ బోర్డ్ కాలనీని స్థానిక కౌన్సిలర్ శ్రీపతి స్వర్ణలత నరేష్ ఆహ్వానం మేరకు మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్), మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి కలిసి సందర్శించారు. కాలనీలో వర్షాకాలానికి ముందస్తు ఏర్పాట్లపై పరిశీలన నిర్వహించి స్థానిక సమస్యలను తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలో వర్షాకాలం ప్రారంభమవుతుందంటే ముందుగా ముంపు సమస్య ఎదుర్కొనే ప్రాంతాల్లో హౌసింగ్ బోర్డ్ కాలనీ ఒకటిగా గుర్తింపు పొందిందన్నారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టేందుకు తమ పాలకవర్గం కట్టుబడి ఉందని తెలిపారు.

తమ పాలకవర్గం ఏర్పడి ఇప్పటికే 100 రోజులు



పూర్తయిన నేపథ్యంలో ప్రజా సమస్యల పరిష్కారంపై వేగంగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. వర్షాకాలం సమీపిస్తున్నందున డ్రైనేజీల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించేందుకు రెండు నుంచి మూడు రోజుల పాటు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

అవసరమైన చోట్ల జేసీబీలను వినియోగించి డ్రైనేజీ



మరమ్మతులు చేపట్టాలని, నీటి నిల్వలు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు వర్షాల కారణంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు చేపడతామని హామీ ఇచ్చారు.

అనంతరం వార్డులో మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు పుర ప్రముఖులు సుధాకర్, సారాంగం, మహిళా సోదరీమణులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దేశ నిర్మాణానికి నెహ్రూ సేవలు చిరస్మరణీయం

## -- ఇల్లందకుంటలో ఘనంగా వర్ధంతి కార్యక్రమం

**కరపత్రం ప్రతినిధి ఇల్లందకుంట, మే 27:**
దేశ నిర్మాణం, పురోభివృద్ధి, ఆధునిక భారతదేశ రూపకల్పనలో పండిట్ జవహర్ లాల్ నెహ్రూ కృషి ఎంతో కీలకమని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ఇల్లందకుంట మండల కేంద్రంలో డీసీసీ అధ్యక్షులు మేడిపల్లి సత్యం, హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో పండిట్ జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాటంలో నెహ్రూ కీలక పాత్ర పోషించారని తెలిపారు. స్వాతంత్ర్యం అనంతరం భారతదేశ తొలి ప్రధానమంత్రిగా 1947 నుంచి 1964 వరకు దేశాన్ని సమర్థవంతంగా నడిపి ఆధునిక భారతదేశ నిర్మాణానికి పునాది వేశారని కొనియాడారు.

దేశ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని పంచవర్ష ప్రణాళికలను ప్రవేశపెట్టి వ్యవసాయ రంగంతో పాటు పారిశ్రామిక రంగానికి విశేష ప్రాధాన్యత కల్పించారని అన్నారు. దేశంలో భారీ పరిశ్రమలు, విద్యాసంస్థలు, శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధికి నెహ్రూ తీసుకున్న



నిర్ణయాలు నేటికీ దేశ పురోగతికి బలమైన ఆధారంగా నిలిచాయని పేర్కొన్నారు.

అంతర్జాతీయ వ్యవహారాల్లో అలీనోద్యమ సిద్ధాంతాన్ని ప్రపంచానికి పరిచయం చేసి శాంతి, సహకారం, సామరస్యానికి ప్రతీకగా నిలిచారని తెలిపారు. ప్రపంచ శాంతి స్థాపన కోసం పంచశీల సూత్రాలను రూపొందించి ప్రపంచ దేశాలకు మార్గదర్శకుడిగా నిలిచారని వివరించారు.

పిల్లలపై నెహ్రూకు ఉన్న అపారమైన ప్రేమ, ఆప్యాయత కారణంగా ఆయన పుట్టినరోజు నవంబర్ 14ను దేశవ్యాప్తంగా బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నామని నాయకులు గుర్తు చేశారు. దేశ భవిష్యత్తు పిల్లల చేతుల్లోనే ఉందని నమ్మిన గొప్ప దూరదృష్టి నాయకుడు నెహ్రూ అని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి



జిల్లెల్ల తిరుపతిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి కనుమల్ల రామకృష్ణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్ది శివకుమార్, ప్యాక్స్ చైర్మన్ కళ్లెం సత్యనారాయణ రెడ్డి, సర్పంచ్ గడ్డి శ్రీనివాస్, సీనియర్ నాయకులు కనుమల్ల సంపత్, వంగ రామకృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షుడు మీసా రాజయ్య, మూడెడ్ల రమేష్, జిల్లెల్ల సందీప్ రెడ్డి, గోరుకుంట్ల స్వామి, మాజీ ధర్మకర్త బొమ్మ శ్రీనివాస్, గుండారపు సాయికుమార్, గైకోటి రాజు, గూడెపు ఓదెలు, దంసాని తిరుపతి, రేణిగుంట్ల రవీందర్, తోడేటి మధు, రావుల రాజబాబు, జక్కు కుమారస్వామి, భోగం పృథ్వీరాజ్, పెద్ది అభిలాష్, ధారా నరేష్ తదితర నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాను..

**– ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**

**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని మే 27:**
కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ అన్నారు. బుధవారం ఎన్టీపీసీలోని మిలీనియం హాల్‌లో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ.. ప్రతి కార్యకర్త నా కుటుంబ సభ్యుడని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం నుంచి ఎన్నికల సమయంలో కష్టనష్టాలను లెక్కచేయకుండా పని చేసే ప్రతి కార్యకర్తే పార్టీకి నిజమైన బలం అని కొనియాడారు. తన విజయంలో కార్యకర్తల శ్రమ, అంకితభావం ఎంతో



ఉందని, వారి సేవలను ఎప్పటికీ మరువనని తెలిపారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు అన్ని వేళలా అందుబాటులో ఉంటానని, వారికి ఏ సమస్య వచ్చినా తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యకర్తల సంక్షేమం, గౌరవం తనకు ముఖ్యమని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి అందరూ ఐక్యంగా పని చేసి ప్రజల విశ్వాసాన్ని మరింతగా గెలుచుకోవాలని సూచించారు. రామగుండం నియోజకవర్గ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, సంక్షేమ పథకాల అమలు, గ్రామాలు, పట్టణాల సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయాలని కార్యకర్తలకు సూచించారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ రామగుండం ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉన్నానని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో నగర మేయర్ మహంకాళి స్వామి, బొంతల రాజేష్, కాల్వ లింగస్వామి, దిటి బాలరాజు, ఎండీ ముస్తఫా, అసిఫ్ పాషా, గుండేటి రాజేష్, పెండ్యాల మహేష్, పీక అరుణ్ కుమార్, దాసరి విజయ్ తో పాటు నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ బాలికల పాఠశాలలో మహిళలకు చీరల పంపిణీ ప్రారంభం

## పాల్గొన్న మున్సిపల్ చైర్మన్, కమిషనర్






**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట మే 27**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరా మహిళ శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం ప్రభుత్వ బాలికల పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్), మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి సంయుక్తంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ వివిధ సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధే లక్ష్యంగా ఇందిరా మహిళ శక్తి కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మహిళా సంఘాలకు చెందిన సభ్యులతో పాటు సంఘాల్లో సభ్యత్వం లేని మహిళలకు కూడా చీరల పంపిణీ చేపట్టినట్లు పేర్కొన్నారు. మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డులో ఈ పంపిణీ కార్యక్రమాన్ని దశలవారీగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, స్వయం ఉపాధి అవకాశాలను కూడా ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వం మహిళల సాధికారత కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు మొలుగు ప్రణీత, చుంచు రమాదేవి, సి ఎల్ అర్పీలు జ్యోతి, మంజుల, సరళ, విజయ, మాలతి తదితరులు పాల్గొన్నారు. అలాగే పెద్ద సంఖ్యలో మహిళలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నంది హిల్స్‌లో సీసీ రోడ్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి శంకుస్థాపన





**మహేశ్వరం: నంది హిల్స్, మే 27/ కరపత్రం ప్రతినిధి**
మహేశ్వరం నియోజకవర్గంలోని ప్రశాంతి హిల్స్ డివిజన్ పరిధిలోని నంది హిల్స్ ప్రాంతంలో రోడ్ నెం.1 మరియు రోడ్ నెం.3లో చేపట్టనున్న సీసీ రోడ్ నిర్మాణ పనులకు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి శంకుస్థాపన చేశారు.

రూ.30 లక్షల వ్యయంతో, 325 మీటర్ల పొడవుతో నిర్మించనున్న ఈ సీసీ రోడ్లు స్థానికులకు మెరుగైన రవాణా సౌకర్యాలను అందించనున్నాయి.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, మహేశ్వరం నియోజకవర్గంలోని కాలనీల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజలకు మెరుగైన రహదారులు, డ్రైనేజీ, విద్యుత్ తదితర మౌలిక వసతులు అందించేందుకు దశలవారీగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు కొనసాగిస్తూ, ప్రతి కాలనీని ఆదర్శవంతమైన ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రశాంతి హిల్స్ డివిజన్ నాయకులు, వివిధ డివిజన్ల మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కాలనీ వాసులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పోలీస్ కస్టడీకి బండి భగీరథ్

పోక్స్ కేసులో నిందితుడు బండి భగీరథ్‌ను బుధవారం పేట్ బషీరాబాద్ పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. అనంతరం అతడిని మొయినాబాద్‌లోని అరణ్య ఫామ్‌హౌస్‌కు తరలించారు. సీన్ రీకన్‌స్ట్రక్షన్ కోసం భగీరథ్‌ను పోలీసులు ఈ ఫామ్‌హౌస్‌కు తీసుకెళ్లినట్ల తెలుస్తోంది. మరోవైపు భగీరథ్‌ను మూడు రోజులపాటు ప్రశ్నించేందుకు పోలీసులకు కోర్టు అనుమతి ఇచ్చింది. పోక్సో కేసులో అరెస్టయిన బండి భగీరథ్ చంచల్‌గూడ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న సంగతి తెలిసిందే. అతడిని కస్టడీకి కోరుతూ మేడ్చల్ మల్కాజ్‌గిరి కోర్టులో పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్టు.. బండి భగీరథ్‌ను మూడు రోజుల పాటు పోలీసుల కస్టడీకి ఇస్తూ ఆదేశాలు జారీ చేసింది.దీంతో బండి భగీరథ్‌ను చంచల్‌గూడ జైలు నుంచి పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు పోలీసులు తరలించారు.

## ఉర్సు ఉత్సవాలకు ముస్తాబైన బిజిగిరి షరీఫ్ దర్గా

# సర్వమత సామరస్యానికి ప్రతీకగా మూడు రోజుల మహోత్సవాలు







**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట:**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం బిజిగిర్ షరీఫ్ గ్రామంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం హజ్రత్ సయ్యద్ ఇంకుషావలి రహ్మతుల్లాహ్ అలై దర్గా ఉర్సు ఉత్సవాలకు సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. కులమతాలకు అతీతంగా మానవత్వం, మత సామరస్యం, సర్వమత సమ్మేళనానికి ప్రతీకగా నిలిచిన ఈ చారిత్రాత్మక దర్గా మరోసారి వేలాది మంది భక్తులతో కళకళలాడనుంది.
ఈ ఏడాది ఉర్సు ఉత్సవాలు బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని మే 28 నుండి మే 30 వరకు మూడు రోజులపాటు వైభవంగా జరగనున్నాయి. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచే కాకుండా మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాల నుంచి కూడా వేలాది మంది భక్తులు తరలిరానున్నారు. తమ కోరికలు నెరవేరాలని, కుటుంబాల్లో సుఖశాంతులు నెలకొనాలని, అనారోగ్యాలు తొలగిపోవాలని భక్తులు దర్గాను దర్శించుకుంటారు.

**▪ దర్గా చరిత్రకు ప్రత్యేక స్థానం**

తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రాలలో బిజిగిర్ షరీఫ్ దర్గా ఒకటి. చారిత్రక ప్రాధాన్యం కలిగిన ఈ దర్గా 11వ శతాబ్దానికి చెందినదిగా భావిస్తారు. హజ్రత్ సయ్యద్ ఇంకుషావలి రహ్మతుల్లాహ్ అలైతో పాటు ఆయన కుటుంబ సభ్యుల సమాధులు కూడా ఈ దర్గాలో ఉన్నాయి. విశాలమైన కొండలు, ప్రకృతి సోయగాల మధ్య ప్రశాంత వాతావరణంలో ఉన్న ఈ పుణ్యక్షేత్రం భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తుంది.
మధ్యయుగ కాలంలో అరబ్బు దేశాల నుంచి వచ్చి మానవత్వమే మతమని సందేశం ఇచ్చిన హజ్రత్ సయ్యద్ ఇంకుషావలి ప్రజలలో సమానత్వ భావనను పెంపొందించారని భక్తుల విశ్వాసం. ఆయన జీవితంలో చూపిన సేవా భావం, బాధితుల పట్ల కరుణ కారణంగా ఈ ప్రాంతంలో ప్రత్యేక ఆరాధన పొందారు.

**▪ ఉత్సవాల ప్రధాన కార్యక్రమాలు**

ఉర్సు ఉత్సవాల్లో భాగంగా మే 28 గురువారం సాయంత్రం గుసుల్ షరీఫ్ కార్యక్రమం నిర్వహించనున్నారు. అనంతరం దర్గా ముతావళి మహమ్మద్ అక్బర్ అలీ, దర్గా కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ ఇక్బాల్ ఆధ్వర్యంలో చాదర్ గుల్ కార్యక్రమం జరుగనుంది. హైదరాబాద్ నుంచి ప్రత్యేకంగా తీసుకువచ్చిన చాదర్లతో సమాధులను అలంకరించనున్నారు.
అదే రోజు రాత్రి ప్రధాన ఘట్టమైన సంధల్ షరీఫ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించనున్నారు. మొల్లపల్లి, పెద్ద బిజిగిర్ షరీఫ్ గ్రామాల నుంచి భక్తులు మేళతాళాలతో సంధల్‌ను ఊరేగింపుగా తీసుకొచ్చి సమాధులకు సమర్పించనున్నారు.
భక్తుల ఆధ్యాత్మిక ఆనందం కోసం ప్రముఖ ఖవ్వాలి బృందాలు ప్రత్యేక ప్రదర్శనలు ఇవ్వనున్నాయి. మహారాష్ట్రలోని నాందేడ్‌కు చెందిన మహమ్మద్ సలీమ్, లాతూర్ పాషా బృందాలు ఖవ్వాలీలతో భక్తులను అలరించనున్నాయి.

**▪ భక్తులకు అన్నదాన సేవలు**

ఉర్సు ఉత్సవాల్లో పాల్గొనే భక్తుల కోసం భారీ అన్నదాన కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నారు. కొత్తగూడెంకు చెందిన కీ.శే. గాజీ గోవర్ధన్ మిత్రబృందం గత 19 సంవత్సరాలుగా నిరంతరంగా అన్నదానం నిర్వహిస్తూ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తోంది. ఈ ఏడాది కూడా వేలాది మంది భక్తులకు భోజన సదుపాయం కల్పించనున్నారు.

**▪ ప్రజాప్రతినిధుల హాజరు**

మే 29న జరిగే ఉత్సవాల్లో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు వొడితల ప్రణవ్, స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని సమాధులకు చాదర్లు సమర్పించనున్నారు.

**▪ ప్రత్యేక బందోబస్తు -- విస్తృత ఏర్పాట్లు**

ఉత్సవాలకు హాజరయ్యే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పోలీస్ శాఖ ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసింది. హుజురాబాద్ ఏసీపీ మాధవి, జమ్మికుంట సీఐ రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో భద్రతా చర్యలు చేపట్టనున్నారు.
అలాగే భక్తులకు త్రాగునీరు, విద్యుత్, వైద్య సేవలు, జనరేటర్లు, వసతి, రవాణా సౌకర్యాలు కల్పించేందుకు దర్గా కమిటీ విస్తృత ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.
మత సామరస్యానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన బిజిగిర్ షరీఫ్ ఉర్సు ఉత్సవాలు మరోసారి భక్తి, ఐక్యత, మానవత్వానికి ప్రతీకగా నిలవనున్నాయి.

## జమ్మికుంట రైతులకు కీలక హెచ్చరిక.. మే 29 నుంచి మక్కల కొనుగోళ్లు బంద్ - - మార్కెట్ యార్డుకు మక్కలు తీసుకురావద్దని అధికారుల సూచన మేరకు

▪ రైతులకు విజ్ఞప్తి చేసిన మార్కెట్ చైర్పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం



**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట, మే 27**
జమ్మికుంట ప్రాంతంలోని మక్కల రైతులకు వ్యవసాయ మార్కెట్ కమిటీ కీలక ప్రకటన విడుదల చేసింది. జిల్లా మేనేజర్ (డి.ఎం) ఆదేశాల మేరకు 2026 మే 29వ తేదీ శుక్రవారం నుండి జమ్మికుంట పత్తి మార్కెట్ ఆవరణలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మక్కల కొనుగోళ్లను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. ఈ మేరకు మార్కెట్ కమిటీ రైతులకు ముందస్తు సమాచారం అందిస్తూ, ఎటువంటి అపోహలకు తావు లేకుండా స్పష్టమైన సూచనలు జారీ చేసింది.
ప్రస్తుతం సాగు సీజన్‌లో మక్కల దిగుబడులు అధికంగా వస్తుండటంతో అనేక మంది రైతులు తమ పంటను విక్రయించేందుకు సిద్ధమవుతున్నారు. అయితే కొనుగోళ్ల నిలిపివేత నేపథ్యంలో రైతులు ఎటువంటి సమాచారం లేకుండా తమ మక్కల లోడ్లను మార్కెట్ యార్డుకు తరలించవద్దని అధికారులు విజ్ఞప్తి చేశారు. కొనుగోళ్లు జరగని పరిస్థితిలో మార్కెట్ వద్ద వాహనాల రద్దీ పెరిగి, రైతులు ఆర్థికంగా మరియు సమయపరంగా నష్టపోయే అవకాశం ఉందని పేర్కొన్నారు.
మార్కెట్ యార్డుకు పంట తీసుకువచ్చే ముందు సంబంధిత అధికారులతో లేదా మార్కెట్ కమిటీ ప్రతినిధులతో సంప్రదించి వివరాలు తెలుసుకోవాలని సూచించారు. సమాచారం లేకుండా పంట తరలించడం వల్ల రవాణా ఖర్చులు, కూలీ చార్జీలు, నిల్వ సమస్యలు వంటి ఇబ్బందులు తలెత్తే అవకాశముందని తెలిపారు.
రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు చర్యగా ఈ ప్రకటన విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. కొనుగోళ్ల ప్రక్రియ మళ్లీ ప్రారంభించే తేదీలపై తదుపరి సమాచారం అధికారికంగా తెలియజేయబడుతుందని వెల్లడించారు.
వ్యవసాయ రంగం ప్రస్తుతం వాతావరణ పరిస్థితులు, మార్కెట్ డిమాండ్, కొనుగోలు కేంద్రాల నిర్వహణ వంటి అనేక అంశాలపై ఆధారపడి ఉందని అధికారులు పేర్కొన్నారు. అందువల్ల రైతులు ఆందోళన చెందకుండా అధికారుల సూచనలు పాటించాలని కోరారు.
ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ శ్రీమతి పుల్లూరి స్వప్న--సదానందం మాట్లాడుతూ, "రైతులు ఇబ్బందులు పడకుండా ముందస్తు జాగ్రత్త చర్యగా ఈ ప్రకటన చేస్తున్నాం. రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ మక్కలను మార్కెట్ యార్డుకు తరలించవద్దు. అధికారిక సమాచారం వచ్చిన తర్వాత మాత్రమే పంటను తీసుకురావాలి" అని తెలిపారు.
రైతులందరూ ఈ ప్రకటనను గమనించి ఇతర రైతులకు కూడా సమాచారం చేరవేయాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ విజ్ఞప్తి చేసింది.

## నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి..

- ఖని వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి
- బక్రీద్ పండుగ నేపథ్యంలో మసీదులు, స్లాటర్ హౌస్‌ల పరిశీలన



**కరపత్రం ప్రతినిధి మే 27:**
ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మసీదులు, స్లాటర్ హౌస్‌లను గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, సంబంధిత వెటర్నరీ వైద్యుడు డాక్టర్ ప్రసాద్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన జాగ్రత్తలు, ప్రభుత్వ నిబంధనలను నిర్వాహకులకు వివరించారు. వెటర్నరీ డాక్టర్ ధృవీకరణ పత్రం లేకుండా పశువులను వధించరాదని స్పష్టం చేశారు. వధ ప్రక్రియ సమయంలో పరిశుభ్రత, ప్రజారోగ్యం, చట్టపరమైన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. పండుగను సామరస్య వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ పోలీసు శాఖకు సహకరించాలని ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి కోరారు.

## పినరయి విజయన్ నివాసం వద్ద ఈడీ దాడులను ఖండిద్దాం: సీపీఎం మండల కార్యదర్శి రాము



**కరపత్రం ప్రతినిధి ఇల్లందకుంట మే 27**
ఇల్లందకుంట మండల కేంద్రంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మండల కార్యదర్శి రాము మాట్లాడుతూ, కేరళ మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్ నివాసం వద్ద జరుగుతున్న ఈడీ దాడులను తీవ్రంగా ఖండించారు. రాజకీయ ప్రత్యర్థులను ఎదుర్కోలేక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తున్నాయని ఆరోపించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీజేపీ మరియు కాంగ్రెస్ ప్రభుత్వాలు ఈడీ, సీబీఐ వంటి దర్యాప్తు సంస్థలతో పాటు ప్రభుత్వ రంగ సంస్థలను కూడా రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగిస్తున్నాయని విమర్శించారు. రాజకీయ కక్షసాధింపులో భాగంగానే ఈ తరహా చర్యలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.
కేరళలో అధికారంలో ఉన్న రాజకీయ శక్తులను ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఎదుర్కోలేకపోవడంతోనే ఈడీ దాడులు నిర్వహిస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రజల మద్దతు పొందిన నాయకత్వాన్ని అణిచివేయడానికి కేంద్ర సంస్థలను ఆయుధాలుగా మార్చడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు.
ఇక ఈ ఘటనలకు వ్యతిరేకంగా నిరసనలు చేపట్టిన సీపీఎం నాయకులు, కార్యకర్తలపై పోలీసులు చర్యలు తీసుకోవడం కూడా సరైంది కాదని ఆయన అన్నారు. సీపీఎం ప్రధాన కార్యదర్శి ఎం.ఏ. బేబీ, పొలిట్ బ్యూరో సభ్యుడు విజూ కృష్ణన్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారని తెలిపారు. ఢిల్లీ పోలీసుల వ్యవహార శైలిపై కూడా ఆయన తీవ్ర విమర్శలు చేశారు. ప్రజాస్వామ్య హక్కులను అణచివేసే చర్యలను ప్రజలు తిప్పికొట్టాలని, రాజ్యాంగ పరిరక్షణ కోసం అన్ని ప్రజాస్వామ్య శక్తులు ఐక్యంగా పోరాటం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## అయ్యప్ప స్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన

- కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని మే 27:**
రామగుండం కార్పొరేషన్ పరిధిలోని గౌతమి నగర్‌లో బుధవారం నిర్వహించిన అయ్యప్ప స్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమంలో రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. భక్తి, ఆధ్యాత్మికత సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడే బక్రీద్ పండుగ వేడుకలు

-త్యాగానికి ప్రతీక ఈదుల్ ఖుర్బానీ
-ఆనవాయితీగా వస్తున్న ఖుర్బానీ

**కరపత్రం ప్రతినిధి సంగారెడ్డి**

ఇస్లాం మత విశ్వాసాల ప్రకారం బక్రీద్ పండుగకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. త్యాగానికి ప్రతీకగా ముస్లింలందరూ 'ఈద్ ఉల్ అద్హా' అనే పండుగను బక్రీద్ పేరిట జరుపుకుంటారు. ప్రతి సంవత్సరం బక్రీద్ పండుగ రోజున ఖుర్బానీ ఇవ్వడం నాటి నుండి ఆనవాయితీగా వస్తోంది. అలా బలి ఇచ్చిన మూగజీవాలను మూడు భాగాలుగా చేసి..అందులో ఓ వంతు పేద ప్రజలకు, రెండో వంతు తమ చుట్టాలకు, మూడో వంతు భాగాన్ని తమ కుటుంబం కోసం వాడుకుంటారు. అందుకే బక్రీద్ పండుగ రోజున ముస్లిలందరూ ఖుర్బానీ ఇస్తారు.
బక్రీద్ పండుగ విశిష్టత:
ప్రపంచ వ్యాప్తంగా ఉండే ముస్లింలందరూ రంజాన్ తర్వాత అతి పెద్ద పండుగ బక్రీదే. బక్రీద్ అంటే బకర్ ఈద్ అని అర్థం. బకర్ అంటే మూగజీవి..ఈద్ అంటే పండుగ అని అర్థం. ఇస్లాం క్యాలెండర్ ప్రకారం జిల్హిజా మాసంలో పదో రోజున బక్రీద్ పండుగను జరుపుకుంటారు. ఈ కాలంలో ముస్లింలు వలసలు ఎక్కువగా వెళ్తారు. హిజ్రీ అంటే వలస వెళ్లడం అని అర్థం. ముస్లిలందరూ తమ జీవిత కాలంలో ఒక్కసారైన హజ్ యాత్ర చేయాలని కోరుకుంటారు. ఇస్లాం మత విశ్వాసాల ప్రకారం, జీవితకాలంలో ఒక్కసారైన హజ్ యాత్ర చేయాలనే నియమం ఉంది. అది కూడా కష్టపడి సంపాదించిన సొమ్ముతో, ఎలాంటి స్వార్థపూరిత ఆలోచనలు లేకుండా,



రాగద్వేషాలను వదిలేసి మానవతను వ్యాప్తి చేయాలన్నానే బక్రీద్ పండుగ యొక్క ముఖ్య ఉద్దేశ్యం. ఇదే సమయంలో ఖుర్బానీ ఇస్తారు కాబట్టి దీన్ని ఈదుల్ ఖుర్బానీ అని కూడా పిలుస్తారు. రంజాన్ మాసం ముగిసిన 70 రోజులకు ఈదుల్ అజ్హా పండుగ వస్తుంది. ముస్లింలు అత్యంత పవిత్రమైన యాత్రగా భావించే హజ్ యాత్ర కూడా ఇదే సమయంలో ప్రారంభమవుతుంది.
ఖుర్బానీ సంప్రదాయ ప్రాముఖ్యత:
ముస్లిం క్యాలెండర్ చాంద్రమానం ఆధారంగా నిర్ణయిస్తారు. అందుకే చంద్రుడిని చూసిన తర్వాతే బక్రీద్ పండుగ తేదీ ఎప్పుడనేది కచ్చితంగా నిర్ణయిస్తారు. ఈ నేపథ్యంలో నెలవంక కనిపించిన తర్వాత ఈ పండుగను జరుపుకోనున్నారు. ఇలా నెలవంక కనిపించడాన్నిని హజ్ చాంద్ అంటారు. చంద్రుడు కనిపించిన మరుసటి రోజు నుంచే హజ్ మాసం ప్రారంభమవుతుంది. దీంతో జిల్హిజా మాసంలో పదో రోజున బక్రీద్ పండుగను జరుపుకుంటారు. నేడు (గురువారం) జరుపుకునే బక్రీద్ పండుగను పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ముస్లిం సోదరులు తగు ఏర్పాట్లు చేసుకున్నారు. బక్రీద్ పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని అధికారులు, పోలీసులు సూచిస్తుండగా ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

## కాలుష్యకారక పరిశ్రమలపై చర్యలు తప్పవు

గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. గోదావరి నదిలో కాలుష్యాన్ని నివారించేందుకు పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేసిందన్నారు. పరిశ్రమలు ఇక్కడి వనరులను ఉపయోగించుకుని లాభాలు పొందుతున్నాయని, కానీ కాలుష్యంతో ప్రజల ప్రాణాలకు ముప్పు తెస్తే సహించేది లేదని మంత్రి హెచ్చరించారు. ఏపీ పేపర్ మిల్ యాజమాన్యం తప్పుడు సమాచారం ఇచ్చి ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టించిందని మంత్రి తెలిపారు. పరిశ్రమ నుంచి విడుదలైన రసాయనాల్లో పీహెచ్ స్థాయి 7 శాతం నమోదైనట్లు చెప్పారు. కలుషిత వ్యర్థాలను గోదావరిలో కలుపుతున్నారని, పరిశ్రమ యాజమాన్యం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. పరిశ్రమల నుంచి మురుగునీరు నేరుగా బయటకు వస్తే యజమానులను జైలుకు పంపిస్తామని, గోదావరిలో వ్యర్థాలు కలిపితే ఆ పరిశ్రమలకు తాళాలు వేస్తామని స్పష్టం చేశారు.